

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 16 నవంబర్ 2025 పేజీలు : 04


# మహా సమాధిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



**పుట్టపర్తి, నవంబరు 15, ప్రభాతవార్త**

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.రామకృష్ణ గవై శనివారం భగవాన్ సత్య సాయి బాబా మహాసమాధిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు ఆయన పుట్టపర్తి విచ్చేశారు. పుట్టపర్తి విమానాశ్రయంలో అనంతపురం జిల్లా జడ్జి ఈ.భీమారావు, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక కాన్వాయ్ లో ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాల్ లోసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి రత్నాకర్ ఆయనకు ఘన స్వాధం పలికారు. అనంతరం ఆయన సత్య సాయి బాబా మహాసమాధిని దర్శించుకోవడము జరిగింది. తదనంతరం ఆయన సత్యసాయి ఎయిర్పోర్ట్ చేరుకుని తిరుగుపయానమయ్యారు.

**సత్యసాయి మహా సమాధి దర్శించుకుంటున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.రామకృష్ణ గవై ←**

# సత్యసాయి బోధనలు మార్గదర్శక కాంతి పుంజాలు

## కేంద్ర మంత్రి పీయుష్ గోయల్



**సత్యసాయి మహాసమాధి వద్ద పూలమాలలు సమర్పిస్తున్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు**



**సాయి భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న కేంద్రమంత్రి పీయూష్ గోయల్**

**శ్రీ సత్యసాయి జిల్లా, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:**

భగవాన్ సత్యసాయి బాబా బోధనలు సమాజానికి మార్గదర్శక కాంతి పుంజాలు అని భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్ పేర్కొన్నారు. ఆయన శనివారం భగవాన్ సత్య సాయి బాబా మహా సమాధి నీ ప్రత్యేకంగా దర్శించుకుని భక్తిపూర్వక ప్రార్థనలు చేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి జన్మ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు. భగవాన్ సందేశాన్ని, వారి పవిత్ర సేవా మిషన్‌ను ప్రపంచానికి చాటుకోవడంలో శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర కృషిని పీయూష్ గోయల్ హృదయపూర్వకంగా అభినందించారు. అనంతరం సత్యసాయి భక్తులను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, 2016లో తొలిసారి ప్రశాంతినిలయానికి వచ్చినప్పుడు అనుభవించిన ఆ దివ్యానుభూతి, తిరిగి అడుగు పెట్టగానే మళ్లీ తన హృదయాన్ని అలుముకుందని ఆయన సంతోషంగా పంచుకున్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ప్రతి హృదయంలో నాటిన మానవత విలువలను కొనియాడారు. ముఖ్యంగా "అందరినీ ప్రేమించండి, అందరినీ సేవించండి (లవ్ ఆల్ సర్వ్ ఆల్)", "అందరికీ సహాయం అందించు ఎవరిని బాధ పెట్టకు" (హెల్ప్ ఎవర్ హర్ట్ నెవర్ ) అన్న దివ్య సందేశాల్ని ఎంతో ప్రేమగా స్మరించారు. ఈ విలువలను సమాజంతో పంచుకోవడం ఎంతో ముఖ్యమని, ఇవే భారతదేశానికి నిజమైన బలం , మార్గదర్శక కాంతి గా అభివర్ణించారు. భగవాన్ వారి జన్మ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని , భవిష్యత్తులో పుట్టపర్తికి మరింత తరచుగా రావాలని ఉందన్న తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. సేవాదళ్ సభ్యులు, భక్తులు మరియు శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ చేస్తున్న విశిష్ట సేవలను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భగవాన్ ప్రేమ మరియు నిస్వార్థ సేవా సందేశాన్ని ప్రశాంతినిలయం ద్వారా, అనేక కార్యక్రమాల ద్వారా ప్రపంచమంతటా వ్యాప్తి చేయడం అభినందనీయమన్నారు. కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కు ఘన స్వాగతంభగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు శనివారం పుట్టపర్తి విచ్చేసిన కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ పీయూష్ గోయల్ కు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ప్రముఖ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయంలోని శాంతి భవన్ వద్ద శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్జే రత్నాకర్, ఇతరులు ఆత్మీయ స్వాగతం పలికారు.

# సమీక్ష సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



**ఎమ్మెల్యే బాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం**

**చిలమత్తూరు. నవంబర్ 15 ప్రభాతవార్త**

హిందూపురం నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం చిలమత్తూరు మండలం కోడికొండ హిల్స్ లో అధికారులు, కూటమి నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చిలమత్తూరు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు. అలాగే జనసేన నాయకులు చిలమత్తూరు గ్రామ పంచాయతీలో చెత్త కేంద్రం ఏర్పాటు కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రం కావడంతో అధికంగా చెత్త పెరుగుతోందని దీనిని డంపు చేయడానికి చెత్త కేంద్రం లేకపోవడంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్యం నీరు కారుతోందని కావున స్థలం మంజూరు కొరకు రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే చిలమత్తూరు మండల కేంద్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సొంత భవనం లేక ఇబ్బంది పడుతున్నారని సబ్ రిజిస్ట్రార్ భవన నిర్మాణం కొరకు స్థలం, నిధులు మంజూరు చేయాలని కోరారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న సిబ్బంది కొరతను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజలకు మరిన్ని సేవలు అందేలా చూడాలని అలాగే ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న ముఖ్య శాఖల అధికారులు ఇన్‌చార్జ్‌లు కావడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున రెగ్యులర్ అధికారులను చిలమత్తూరు మండలానికి నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఏవి రమణ, మండల అధ్యక్షులు చిన్నప్రవీణ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అగ్గి శ్రీనివాసులు, మండల నాయకులు లక్ష్మణమూర్తి, ఆంజనేయులు, వెంకటాద్రి, జగదీష్, మనోహర్, శంకరప్ప, శివకుమార్, వెంకటేశులు, రామాంజి, అశోక్, రంగా పాల్గొన్నారు.

# మైనింగ్ లీజుల్లో సిఎఫ్ఓ సరిహద్దుల తనిఖీ





**ఐదు మైనింగ్ లీజుల హద్దులనుతనిఖీ చేస్తున్న సిఎఫ్ఓ , గాలికి చెందిన ఓఎంసీ మైనింగ్ లో సరిహద్దుల బౌండరీని పరిశీలిస్తున్న సిఎఫ్ఓ**

**డి.హిరెహాళ్ నవంబరు 15 ప్రభాతవార్త**

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ లోని బళ్లారి రిజర్వ్ ఫారెస్ట్ లో సంతరించుకున్న వివాదాస్పదంగా మారిన ఇనుప గనులు లీజులు సరిహద్దుల బౌండరీలను సర్కిల్ ఫారెస్ట్ అధికారిని యశోదాబాయి తనిఖీ చేశారు.

శనివారం ఆమె సోషల్ ఫారెస్ట్రీ డిఎఫ్ఓ గురుప్రభాకర్ స్థానిక అటవీ శాఖ అధికారులతో కలిసి అనంతపురం జిల్లా డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం వన్, ఓఎంసీ వన్, హెచ్ సిద్దాపురం వన్, మలపనగుడి వన్ లీజు గనులతో పాటు కర్ణాటక మైనింగ్ లీజులను చూపే సరిహద్దు బౌండరీలను పరిశీలించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 6 మంది కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత 15 రోజులు వివాదాస్పదమైన ఐదు మైనింగ్ లీజుల్లో నిర్వహించిన సర్వే తో పాటు ఇరు రాష్ట్రాల సరిహద్దులను సర్వే బృందం చరవాణిలో నిక్షిప్తం చేసిన సర్వే చిత్రాలు, రికార్డుల మేరకు మ్యాప్ చిత్రపటాలను ఆమె పరిశీలించినట్లు తెలిసింది. సుప్రీంకోర్టు పునర్నినియమించిన 6 మంది సభ్యులకు కమిటీ ఈనెల 26న వివాదాస్పద గనుల లీజులను క్షేత్రస్థాయిలో నిర్ధారించేందుకు రానున్న సందర్భంగా సిఎఫ్ఓ పరిశీలనకు ప్రాముఖ్యత సంతరించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్, గనులు భూగర్భ శాఖ, అటవీ శాఖలు అధికారులు, సిబ్బంది వివాదాస్పద మైనింగ్ లోని ఐదు లీజుల్లో డ్రోన్, లిడార్ సర్వేను క్షేత్రస్థాయిలో 15 రోజులపాటు సరిహద్దుల బౌండరీల సర్వేను నిర్వహించారు. ఓఎంసీ, బిఐఓపి, వైఎం, ఏజీఎం, ఏఎంసీ లీజు గనుల్లో మూడు శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన సరిహద్దు బౌండరీల సర్వేను నిజనిర్ధారణ కమిటీ ఓఎంసీ యజమాని గాలి జనార్దన్ రెడ్డి ఆయా లీజు మైనింగ్ ల్లో అన్యాక్రాంతం, అక్రమతవ్వకాలు, అవినీతికి పాల్పడ్డారా లేదన్న అంశాలను తేల్చాల్సి ఉంది. ఈనెల 26 తర్వాత నిజనిర్ధాలను కమిటీ ఎలాంటి నివేదికలను సుప్రీంకోర్టుకు సమర్పించనుందని ఆయా మైనింగ్ లీజుల యజమానులతో పాటు కర్ణాటక కు చెందిన మైనింగ్ లీజుల యజమానులు, స్థానిక ప్రాంతం ప్రజలు, కార్మికులు వేచి చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ రామచంద్రుడు, డిఆర్ఓ దామోదర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం



**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత**

**అనంతపురం, నవంబర్ 15,ప్రభాతవార్త**

హిందూపురం వైసీపీ కార్యాలయంపై దాడి అప్రజాస్వామికమని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడిని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని విమర్శించారు.రెడ్ బుక్ రాజ్యాంగం లో భాగంగానే హిందూపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై టీడీపీ గూండాల దాడి జరిగిందన్నారు. వైసీపీ కార్యాలయంపై దాడికి సంబంధించి బాధ్యులు ఎవరో సీసీ కెమెరాల్లో రికార్డయి ఉందని, తక్షణం వారిని అరెస్ట్ చేసి శిక్షించాలని పోలీసుశాఖను కోరారు. ప్రజలకు మంచి చేయడం చేతగాక ప్రశ్నిస్తే ఇలా పార్టీ కార్యాలయంపై దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేయడం, సిబ్బందిని విచక్షణా రహితంగా కొట్టడం హేయనీయమని పేర్కొన్నారు. ఈ రోజు అధికారం ఉందన్న అహంతో రెచ్చిపోతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో తప్పకుండా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ఘటనలు ఎన్నో జరిగాయన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో నారా లోకేష్ అరాచకశక్తులను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. పోలీసులు అధికార పార్టీ నేతలకు జీహుజూర్ అంటుండడం వల్లే శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కాలం అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతుందని, ఈ రోజు మీరు నాటే విత్తనమే భవిష్యత్‌లో మహా వృక్షమవుతుందన్న సంగతి మరచిపోవద్దని హితవు పలికారు.

# హిందూపురంలో పొలిటికల్ హై టెన్షన్..

❖ కలకలం రేపిన వైసిపి ఆఫీస్ పై దాడి ఘటన ❖ బాలయ్యకు సారీ చెప్పాలని టిడిపి ధర్నా



**డిఎస్పికి ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు**

**హిందూపురం నవంబర్ 15 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హిందూపురంలో అప్పుడే పొలిటికల్ హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనంతగా టిడిపి, వైసిపి ల మధ్య ప్రత్యక్ష వార్ ఏర్పడింది. మూడు రోజుల పర్యటన నిమిత్తం హిందూపురం నియోజకవర్గం కు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శనివారం చేరుకున్నారు. ఇదే సమయంలో వైసీపీ రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని లేపాక్షి మండలం సిరివరంలో నిర్వహించింది. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక భర్త, ముఖ్య నేత వేణురెడ్డి చేసిన ప్రసంగంలో ఎమ్మెల్యే బాలయ్యను ఉద్దేశించి అనుచితంగా మాట్లాడారని టిడిపి ఆగ్రహం వ్యక్తం చేసింది. 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో టిడిపిని గెలిపిస్తూ వస్తున్నారని, ఎక్కడో హైదరాబాదులో ఉన్నవాడిని గెలిపించి బానిసలుగా బతుకుతున్నారని స్థానికంగా ఉన్నవాడిని గెలిపించుకుంటే అభివృద్ధి ఏంటో చూపిస్తామని వేణు రెడ్డి తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను టిడిపి శ్రేణులు తప్పుబట్టాయి. బాలకృష్ణ వెంట కొడికొండ చెక్పోస్ట్ ప్రాంతంలో ఉన్న టిడిపి నాయకులకు ఈ విషయం తెలియడంతో కోపోద్రిక్తులై హిందూపురం చేరుకొని వైసీపీ కార్యాలయం పై దాడికి దిగారు. ఈ దాడిలో భారీ నష్టం వాటిల్లింది. యదేచ్ఛగా టిడిపి ముఖ్య నాయకులు దాడికి పాల్పడుతున్నా.. పోలీసులు నియంత్రించలేదని వైసిపి మండిపడింది. పార్టీ కార్యాలయం పై దాడి జరిగిందన్న సమాచారం తెలుసుకున్న వైసీపీ శ్రేణులు వందలాదిమంది కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ కన్వీనర్లు, తదితరులు ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ దాడి పిరికిపంద చర్య అని వైసిపి ఇన్చార్జ్ దీపిక భర్త, ముఖ్య నేత వేణు రెడ్డి మండిపడ్డారు. హిందూపురంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ పై ఇటీవల జరిగిన వైసిపి ర్యాలీలో వేలాదిమంది తరలి వచ్చి మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేక బాలకృష్ణ ఈ దాడి చేయించాడని వేణు రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్ కు చేరుకొని డిఎస్పి మహేష్ కు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వీడియోలను పోలీసులకు అందించారు. మరోవైపు తమ ప్రియతమ ఎమ్మెల్యే బాలయ్యను వాడు వీడు అని వేణు రెడ్డి విమర్శించాడని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలయ్య కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి టిడిపి శ్రేణులు ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్ చేరుకొని రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్, మాజీ చైర్మన్ అనిల్ కుమార్, డైరెక్టర్లు ఆనంద్, నాయకులు మంగేష్, నాగరాజు, బాచి, నంబూరి సతీష్, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యుగంధర్, వైయస్ పవన్ కుమార్, కౌన్సిలర్లు, తదితరులు పెద్ద సంఖ్యలో బైఠాయించి నిరసన చేశారు. కాగా వైసిపి కార్యాలయం దాడిలో అంబేద్కర్ చిత్రపటం కూడా పగిలిపోయిందని, వైసీపీ శ్రేణులు అంబేద్కర్ సర్కిల్లో రావాలని ప్రయత్నించగా పోలీసులు అడ్డు చెప్పారు. టిడిపి, వైసిపి శిబిరాలు మోహరించగా పరిస్థితులు కొద్దిసేపు ఉద్రిక్తంగా మారాయి. రెండు పార్టీల కార్యకర్తలు ఎదురుపడితే పరిస్థితి అదుపు తప్పే ప్రమాదం ఉందని గమనించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా డి.ఎస్.పి మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి చర్యలు తీసుకున్నారు.



**అంబేద్కర్ సర్కిల్లో టిడిపి ధర్నా**

# సతీష్‌కుమార్ మృతిపై దర్యాప్తు ముమ్మరం

❖ రైలులో డమ్మీ బొమ్మతో మొదటిసారి ప్రయోగం

❖ పడితే ఎంత దూరం..తోస్తే ఎంత దూరం అనే విషయం పరిశీలన

❖ ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఐడీ డీజీ, డీఐజీ, ఎస్పీ, ఏఎస్పీలు



**సీన్ రీకన్‌స్ట్రక్షన్‌ను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు**



**సంఘటనా స్థలాన్ని ఎస్పీతో కలసి పరిశీలిస్తున్న సీఐడీ డీజీ**





**రైలుతో ప్రయోగం చేసిన రీకన్‌స్ట్రక్షన్ బొమ్మలు**

**తాడిపత్రి, నవంబరు 15, ప్రభాతవార్త**

పరకామణి చోరీ కేసులో కీలక అధికారి సతీష్‌కుమార్ మృతిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాడిపత్రి సమీపంలోని కోమలి వద్ద సంఘటనా స్థలంలో పోలీసు అధికారులు శనివారం సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేసి మొదటిసారి రైలుతో ప్రయోగం చేయడం గమనార్హం. 50 కిలోల మనిషి బొమ్మను వేగంగా వెళుతున్న రైలు నుంచి తోసేయడం ద్వారా ఎంత దూరంలో పడుతుంది..జారి పడితే ఎంత దూరంలో పడుతుంది..దూకితే ఎంత దూరంలో పడుతుంది అనే విషయాలను పోలీసులు పరిశీలించారు. అదే వేగంతో అదే రైలును ప్రయోగించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేయడం ఇదే మొదటి సారి కావడం విశేషం. సతీష్‌కుమార్ మృతదేహం కింద పడిన చోట నుంచి దాదాపు 200 అడుగుల దూరంలో పడి ఉంటే..ఈ డమ్మీ బొమ్మతో చేసిన ప్రయోగంలో ఒకటి 5 అడుగులు, మరొకటి పట్టాల పక్కనే పడిపోవడం విశేషం. సతీష్ మృతదేహం అంత దూరం వచ్చి పోవడం, చరవాణి మాత్రం మృతదేహం పక్కనే ఏ మాత్రం పగిలిపోకుండా ఎవరో మృతదేహం పక్కనే పెట్టినట్లు పడిఉండటం పట్ల పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇప్పటికే శవపరీక్షలో సతీష్ మృతదేహం వెనుక భాగంలో తలకు, వీపు భాగాల్లో కినిపించిన బలమైన గాయాలు, సంఘటనా స్థలంలో పరిశీలించిన విషయాలను, సీన్ రీ కన్‌స్ట్రక్షన్ ద్వారా గమనించిన విషయాలను బేరీజు వేసుకొని పోలీసులు ఒక ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. డీఐజీ షిమోషి, ఎస్పీ జగదీష్, ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరిలతో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్న సీఐడీ డీజీ రవిశంకర్ అయన్నార్ నిశితంగా పరిశీలించారు. సతీష్‌కుమార్ చరవాణితో పాటు ఆయన భార్య చరవాణిని కూడా స్వాధీనం చేసుకొని ఫోన్‌కాల్ లిస్ట్‌ను పరిశీలించాలని డీజీ పోలీసులకు సూచించారు. సతీష్‌కుమార్ ప్రయాణించిన బోగీలో ప్రయాణిస్తున్న 54 మంది ప్రయాణికుల వివరాలు సేకరించి విచారణ వేగవంతం చేయాలని ఆయన స్థానిక పోలీసులకు సూచించారు. సీఐ సతీష్ కుమార్ మృతి పట్ల పలు సందేహాలు వ్యక్తమవుతుండటంతో పోలీసులు ఈ కేసు దర్యాప్తును ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్నారు. ప్రమాదం కాని, ఆత్మహత్య కాని అయితే ముఖం వైపు తీవ్రగాయాలు అవుతాయని, శరీరం వెనుకవైపు తీవ్రగాయాలు కావడం పలు అనుమానాలకు తావిస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. గురువారం రాత్రి గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు చేరుకున్న సతీష్‌కుమార్ తన భార్యకు రాత్రి 1.30 గంటల ప్రాంతంలో 4 సార్లు ఫోన్ చేసినట్లు, ఆమె ఫోన్ తీయకపోవడంతో డిస్కమ్‌ఫర్ట్ అని సంక్షిప్త సమాచారం పంపినట్లు తెలుస్తోంది. సతీష్‌కుమార్ మృతి కేసును గుత్తి పోలీసులు తాడిపత్రి రూరల్ పోలీసులకు బదిలీ చేశారు. ఎస్పీ జగదీష్ సాయంత్రం వరకు సంఘటనా స్థలంలోనే మకాం వేసి క్షుణ్ణంగా పరిశీలించారు. మొత్తానికి సతీష్‌కుమార్‌ది హత్యేననే బలమైన ఆధారాలు లభిస్తుండటంతో ఆ దిశగానే పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# రిజర్వుడు సిఐ సతీష్‌కుమార్ మృతిపై కేసు నమోదు

*- తాడిపత్రి సబ్‌డివిజన్‌కు కేసు బదలాయింపు*



**రిజర్వుడు సిఐ మరణించిన దృశ్యం**



**బాధితులు ఇచ్చిన ఫిర్యాదు**

**గుత్తి, నవంబర్ 15 ప్రభాతవార్త**

గుంతకల్లు రైల్వే రిజర్వుడు సిఐగా విధులు నిర్వహిస్తున్న సతీష్‌కుమార్ శుక్రవారం తెల్లవారుజామున గుత్తి జీఆర్‌పి పరిధిలోని కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెందిన సంఘటనలో స్థానిక రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా పత్తికొండకు చెందిన బ్రహ్మయ్య, చిదంబరమ్మ కుమారుడైన సతీష్‌కుమార్ గతంలో తిరుమలలో ఏవిఎస్‌ఓగా విధులు నిర్వహించేవారు. గత మూడు నెలల క్రితం గుంతకల్లు రైల్వేకు బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన తిరుమల దేవస్థానం పరకామణి కేసు వ్యవహారంలో సాక్ష్యం ఇచ్చేందుకై గురువారం రాత్రి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్‌నెంబర్ 12794)లో ఏ1 కోచ్ సీటు నెంబర్ 29లో గుంతకల్లు నుండి తిరుపతికి ప్రయాణమయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కోమలి రైల్వే స్టేషన్ సమీపంలో కి.మీ.373/911 సమీపంలో మృతుడిగా అగుపించాడు. గమనించిన రైల్వే కీ మెన్ షంషేర్ ఈ సమాచారాన్ని కోమలి రైల్వేస్టేషన్ మేనేజర్ రమేష్‌బాబుకు అందించాడు. ఆయన జీఆర్‌పి ఏఎస్ఐ ప్రేమ్‌కుమార్‌కు సమాచారం ఇచ్చారు. తదుపరి మృతుడి వద్ద ఉన్న ఐడీ కార్డు మేరకు ఆయన వివరాలను తెలుసుకున్నారు. తదుపరి మృతుడి సోదరుడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జీఆర్‌పి ఇన్‌చార్జ్ ఎస్ఐ చంద్ర కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు అధికారి గుంతకల్లు రైల్వే సిఐ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రిజర్వుడు సతీష్‌కుమార్ మరణం ప్రమాదవశాత్తు కాదని హత్య జరిగినట్లు వైద్యనివేదికలో తెలుస్తోందన్నారు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసును తాడిపత్రి పోలీస్‌సబ్ డివిజన్ తాడిపత్రి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు కేసు బదలాయించామని తెలిపారు. అయితే ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

బెలుగుప్ప, నవంబర్ 15 ప్రభాతవార్త


పరిసరాలను శుభ్రం చేస్తున్న స్వచ్ఛతా కార్మికులు

బెలుగుప్ప మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర 3వ వారంలో పంచాయితీకి సంబంధించిన స్వచ్ఛత కార్మికుల చేత వ్యక్తిగత శుభ్రత, సమాజ శుభ్రతపై పంచాయితీ కార్యదర్శి మంజునాథ అవగాహన కల్పించారు. కార్యాలయంలో చెత్తా చెదారాన్ని తడి చెత్త, పొడి చెత్తను రెండు బాగాలుగా విడదీసి ఎరువులుగా ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లాకార్యదర్శి మల్లికార్జున, స్వచ్ఛాంధ్ర కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యాలయంలో శ్రీభగవాన్ ముర్షేముండే నివాళులు అర్పించిన టిడిపి నేతలు

బెలుగుప్ప, నవంబర్ 15 ప్రభాతవార్త


నివాళులు అర్పిస్తున్న సచివాలయ ఉద్యోగులు

బెలుగుప్ప మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో శనివారాం తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సచివాలయ ఉద్యోగస్తులతో భగవాన్శ్రీ ముర్షే ముండే 150వ జయంతిలో భాగంగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం అతని జీవితాన్ని త్యాగం చేశారని, గిరిజన జాతి, ఆదివాసీలకు మేలు చేసిన వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , సచివాలయ సిబ్బంది మంజునాథ, భార్గవి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్ నవంబర్ 11 ప్రభాతవార్త

బొమ్మనహాళ్ మండలం నేమ కళ్ళు గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం కార్తీకమాసం సందర్భంగా పూల రథోత్సవం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూల విరాట్ కు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు. జిల్లా నల్ల మూలల నుంచే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకొని మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకుడు తీర్థప్రసాదాలు అందజేశారు.

## 18వ తేదీ నుండి పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పై శిక్షణ తరగతులు

బ్రహ్మసముద్రం నవంబర్ 15 ప్రభాతవార్త


ఎంపీడీవో ఉమాదేవి

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 18 మంగళవారం నుండి 21వ తేదీ వరకు పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడంపై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు 18వ తేదీ మంగళవారం ఉదయం 9:50 నుండి సాయంత్రం 5 గంటల వరకు సర్పంచులు ఉప సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు 19వ తేదీ మహిళా సంఘాల వివో లు పంచాయతీ నుండి ఇద్దరు మహిళా సంఘాల సభ్యులు పంచాయతీ నుండి ఇద్దరు 21వ తేదీ ఎంఆర్సి అధికారులు గ్రీన్ అంబాసిడర్లు గ్రీన్ కార్డులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలియజేశారు ఈ శిక్షణా తరగతులకు తప్పకుండా పై సూచించిన అధికారులు తప్పక హాజరుకావాలని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## చేతివృత్తి కళాకారుల అధ్యక్షునిగా సమంత రెడ్డి

### వైఎస్ ఆర్ సీపీ నియోజకవర్గ అనుబంధ విభాగాల్లో సమంత రెడ్డికి చోటు

కంబదూరు, నవంబర్ 15, ప్రభాతవార్త


వైసీపీ నాయకుడు సమంత రెడ్డి

కళ్యాణదుర్గం వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ చేతివృత్తి కళాకారుల అధ్యక్షునిగా కంబదూరు మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సమంత రెడ్డిని పార్టీ అధిష్టానం శుక్రవారం నియమించింది. ఈమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం పత్రిక ప్రకటన రూపంలో తెలిపింది. గతంలో వైఎస్ఆర్ సీపీ రైతు విభాగంలో ఉపాధ్యక్షునిగా పని చేశారు. తనపై నమ్మకం ఉంచి వైఎస్ ఆర్ సీపీ నియోజకవర్గ అనుబంధ విభాగాల్లో అవకాశం కల్పించినందుకు. మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్య కు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుమంత రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తుల కళాకారుల అభ్యున్నతి కోసం పనిచేస్తానని తెలియజేశారు.

## మూతపడిన అంగనవాడి కేంద్రం

బొమ్మనహాళ్ నవంబర్ 15 (ప్రభాతవార్త)


మూతపడిన అంగన్వాడి కేంద్రం)

కనేకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బొమ్మనహాళ్ మండలం బందూరు గ్రామంలో శనివారం అంగనవాడి కేంద్రం మూడు గంటలకే మూతపడింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పని చేయవలసిన అంగన్వాడి కేంద్రం మూడు గంటలకే తలుపులు వేసి అంగన్వాడి కార్యకర్త వెళ్లిపోయారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం కేటాయించిన మెనూ ఎవరు పాటించడం లేదని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్ణీత సమయం వరకు అంగన్వాడి కేంద్రం పనిచేసేటట్లు చూడవలసిన బాధ్యత ఐసిడిఎస్ అధికారులకు ఎంతైనా ఉంది.

## ఐద్వా ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం


కార్యక్రమంలో మాట్లాడుతున్న మహిళా ఎస్ఐ గాయత్రి

గుంతకల్లు, నవంబర్ 15 ప్రభాతవార్త

ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో బాలల దినోత్సవం శనివారం కస్తూరిబా బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. రూరల్ మహిళా ఎస్ఐ గాయత్రి, శ్రీశంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు శశికళ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశంపై అవగాహన కల్పించారు. బాలికల పట్ల బయటి వ్యక్తుల వ్యవహార శైలిని గమనించి తేడాగా అనిపిస్తే తల్లిదండ్రులకు గాని, అత్యవసరమైతే డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి రంగమ్మ, సభ్యులు సుగుణ, హాస్టల్ వార్డెన్ మైబూదాబేగం పాల్గొన్నారు.

## రేపటి నుంచి అయ్యప్ప భక్తులకు అన్నదానం

హిందూపురం టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త


కరపత్రాలు విడుదల చేస్తున్న మునిసిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

హిందూపురం పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో రేపటి నుంచి అయ్యప్ప మాల ధారణ భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు హిందూపురం మున్సిపల్ చైర్మన్, అన్నదాన కమిటీ అధ్యక్షుడు డి,ఇ రమేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం అన్నదానానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ భక్తులకు ప్రతిరోజు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి మూడు గంటల వరకు భిక్ష అందుబాటులో ఉంటుందని తెలిపారు మాలాధారణ భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పరిశుభ్రతతోనే మానవ మనుగడ సాధ్యం

డి.హిరెహాళ్ నవంబరు 15 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతతోనే మానవమనగడ సాధ్యమని ఎంపీడీవో దాస్ నాయక్ పిలుపునిచ్చారు. శనివారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నవంబర్ నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగ ఆయన పాలనాధికారి బలరాంరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తో కలసి శుభ్రత కార్యక్రమం చేపట్టారు. కార్యకర్తలంలో భాగంగ మానవ హారం, ర్యాలీ, మొక్కలు నాటు కార్యక్రమం, విద్యార్థులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈవోలు గోపాల్, సనోవర్ భాష, వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రగా స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దుదాం

### పరిసరాల పరిశుభ్రతను పరిశుభ్రంగా ఉంచుకోండి

గుమ్మఘట్ట నవంబర్ 15 ప్రభాతవార్త


బస్టాండ్ వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంపీడీవో జయరాములు

స్వర్ణాంధ్ర గా స్వచ్ఛందంగా తీర్చిదిద్దామని గుమ్మఘట్ట ఎంపీడీవో జయరాములు సూచించారు శనివారం మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు మండల కేంద్రము లోని బస్టాండ్ వద్ద ర్యాలీగా చేరువచ్చి కూడలిగా ఏర్పడి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను విద్యార్థుల చే చేయించారు ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా మండలాన్ని స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛందంగా తీర్చిదిద్దుదామని వ్యక్తిగత పరిశుభ్రత మరియు స్వచ్ఛత విషయాలపై మండల ప్రజలకు అవగాహన కల్పించి మండల కేంద్రము లోని ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత ప్రాముఖ్యమని వివరించారు వ్యక్తిగత పరిశుభ్రత చాలా ప్రాముఖ్యమైనది ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలాగా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు సమాజం లోని ప్రజలందరూ సామాజిక బాధ్యతగా గుర్తించి పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతిఒక్కరు తమపరిధిలో ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత వాతావరణం ద్వారా ఆరోగ్యకరమైన జీవనంతో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సీనియర్ అసిస్టెంట్ ధనుంజయ, జూనియర్ అసిస్టెంట్ రాజసింహ,పంచాయితీ డెవలప్మెంట్ ఆఫీసర్లు , దుర్గాప్రసాద్, రంగారెడ్డి, లింగరాజు, డిజిటల్ అసిస్టెంట్ రుషివేంద్ర, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున, వీఆర్వో మల్లికార్జున, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్లు అంగన్వాడి వర్కర్లు మంజులమ్మ చంద్రకళ కామాక్షి, విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సాగు భూమికి పాసుపుస్తకం మంజూరు చేయాలని వినతి


సాగు చేస్తున్న భూమిని అధికారులకు చూపిస్తున్న దృశ్యం

కుందుర్పి, నవంబర్ 15, ప్రభాతవార్త

సాగుచేసుకుంటున్న 71ఎకరాల గోలంకభూమికి పాసుపుస్తకాలు మంజూరు చేసి హక్కులు కల్పించాలని కుందుర్పి మండల కేంద్రానికి చెందిన ఆరు మంది రైతులు కళ్యాణదుర్గం టిడిపీ ప్రజావేదికలో జరిగిన ప్రజా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే సురేంద్రబాబుకు, అధికారులకు వినతి పత్రం అందజేశారు. అయితే తాము ఒకే కుటుంబానికి చెందిన ఆరు మంది అన్నదమ్ములని అర్జీదారుడు వన్నూరప్ప మీడియాకు తెలిపారు. స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో శనివారం పొలాన్ని పరిశీలించారు. చాలా ఏళ్ల నుంచి భూమిని సాగు చేసుకుంటున్నామని పట్టా పాసు పుస్తకాల కోసం ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్న అధికారులు స్పందించలేదని వాపోయారు. కావున రెవిన్యూ అధికారులు ఇప్పటికైనా సాగు చేసుకుంటున్న భూమికి పూర్తి హక్కులు కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు


బిర్సాముండా గురించి పలు విషయాలను తెలియజేస్తున్న కలెక్టర్

పుట్టపర్తి కల్చరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

జన జాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులు బిర్సాముండా జయంతి వేడుక శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఏవో వెంకటనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రామ్, ఎస్డిసి రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు స్టే వున్నా విగ్రహం పెట్టారు



మాట్లాడుతున్న నాయకులు

హిందూపురం టౌన్ నవంబర్ 15 ప్రభాతవార్త

పట్టణంలో శ్రీ కంచి కామాక్షి కళ్యాణమండపం వద్ద పరిగి రోడ్డు పక్కన శుక్రవారం జెఇ వెంకటస్వామి విగ్రహన్ని కొందరు అక్రమ పద్ధతిలో హైకోర్టులో స్టే ఉన్నప్పటికీ ఏర్పాటు చేశారని సాధు చెట్టి సంఘం ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇక్కడ విగ్రహం పెట్టాలంటే సాధుశెట్టి సంఘం అధ్యక్షుడైన తనను, కమిటీ పెద్దలను వారు సంప్రదించి ఉంటే నిర్ణయం తీసుకునే వారమని మంగేష్ స్పష్టం చేశారు. విగ్రహం పెట్టిన జాగా నేషనల్ హైవే విభాగానికి చెందినదని ఇక్కడ ఎలాంటి విగ్రహాలు పెట్టరాదని హైకోర్టు ఈనెల 12న స్టే ఇచ్చిందని వివరించారు. దీనికి సంబంధించిన కోర్టు ఆర్డర్ కాపీలను మీడియా ప్రతినిధులకు అందజేశారు. కంచి కామాక్షి కళ్యాణమండపం నిర్మించడానికి విరాళాలు ఇచ్చిన 39 మంది దాతలు లేదా స్థల దాతను కూడా ఏమాత్రం సంప్రదించకుండా విగ్రహం పెట్టారని అభ్యంతరం వ్యక్తం చేశారు. కుల సంఘానికి చెందిన వారితో కాకుండా ఇతర మతాలకు చెందిన వారితో ఆవిష్కరణ చేశారని అన్నారు. విగ్రహం పెట్టాలని కానీ లేదా తీసివేయమని కానీ తాము చెప్పడం లేదని హైకోర్టు స్టే ఆర్డర్ ను ఎందుకు ఉల్లంఘించారని ప్రశ్నిస్తున్నామన్నారు. సమావేశంలో సంఘం కార్యదర్శి శ్రీధర్, కమిటీ ముఖ్య ప్రతినిధులు మునిరాజ్, బాచి, టి. నాగరాజ్, రిటైర్డ్ మున్సిపల్ ఆర్.ఐ. శంకర్, సుధాకర్, గోవిందప్ప, టిపి నాగరాజు, సిటీ కేబుల్ వెంకటేష్, జిసి సురేష్, మార్కెట్ అంజి, తదితరులు పాల్గొన్నారు.

## సిరివరంలో వైకాపా రచ్చబండ కార్యక్రమం

### -మనల్ని మనమే పరిపాలించుకుందామా -ఇతరుల క్రింద బ్రతుకుదామా -వైకాపా నియోజకవర్గ నేత వేణురెడ్డి


రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైకాపా నేత వేణురెడ్డి

లేపాక్షి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని సిరివరం గ్రామంలో శనివారం మండల వైకాపా కన్వీనర్ నిస్సార్ అహమ్మద్ అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటిసంతకాలసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో నియోజకవర్గ వైకాపా నేత వేణురెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. 40 ఏళ్లుగా హిందూపురం నియోజకవర్గ ప్రజలు బానిసల్లాగా ఎవడికిందో బ్రతుకుతున్నారని విమర్శించారు. హైదరాబాదులో కూర్చున్న వాడి క్రింద మనము బ్రతుకుతున్నామా అని ఎద్దేవాచేశారు. మనల్నిమనం పరిపాలించుకుందామా లేదా ఎక్కడో ఉన్న వాడి కాళ్ళ కింద బ్రతుకుదామా అని ఎద్దేవా చేశారు. ఒక్కసారి స్థానికుడికి అవకాశం ఇవ్వాలన్నారు. స్థానికుడు ఎమ్మెల్యేగా ఉంటే మీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తారని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రజాపాలన కొనసాగిస్తామన్నారు. ప్రతి పంచాయతీకి ఒక కమిటీ వేస్తామని ఆ కమిటీ ప్రతిపాదించిన పనులను మాత్రమే పూర్తి చేస్తామని వేణురెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ప్రభాకర్గౌడ్, చంద్రశేఖర్రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ బషీర్, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షులు రమేష్రెడ్డి, సీనియర్ నాయకులు జబీఉల్లా, గంగాధరప్ప, రవి, శేషాద్రిరెడ్డి, విజయ్, రామాంజి, కేశవప్ప, చలపతి, ఈడిగ శ్రీనివాసులు, కల్లూరు నాగిరెడ్డి, మోహన్, మమూద్, లోకనాథ్రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్సర్, ఎస్సి సెల్ అధ్యక్షులు తిప్పన్న, నాయకులు మైలారప్ప, రామకృష్ణారెడ్డి, నరసింహులు, అమరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రలో....స్వచ్ఛఆంధ్రను సాధిద్దాం

### -హైస్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎంపిడిఒ కమలాబాయి -సచివాలయం ఆవరణలో మొక్కలు నాటిన నిమ్మల శ్రీధర్

గోరంట్ల, నవంబర్ 15 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ప్రతి ఒక్కరూ వారి యొక్క వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని మండల ఎంపిడిఒ కమలాబాయి విద్యార్థులకు సూచించారు.


మొక్కలు నాటుతున్న ఎంపిడిఒ, నిమ్మల శ్రీధర్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపిడిఒ కమలాబాయి, మండల విద్యాశాఖ అధికారి గోపాల్, టిడిపి మండల నాయకులు నిమ్మల శ్రీధర్, పంచాయతీ కార్యాలయం అధికారి సంజయ్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాలతిల నేతృతంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా బాలికల హైస్కూల్ ఆవరణలో అధికారులు విద్యార్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం హైస్కూల్ ఎదురుగా ఉన్న సచివాలయ ఆవరణలో ఎంపిడిఒ కమలాబాయి, టిడిపి నేత నిమ్మల శ్రీధర్ల చేతుల మీదుగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సంతోష్కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, వార్డు మెంబర్ లక్ష్మి నాగరాజు, టిడిపి నాయకులు రాజారెడ్డి, సుధాకర, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్రహట్టిలో లోపించిన పారిశుద్ధం

రొళ్ల నవంబర్ 15 ప్రభాతవార్త:


నీటి ట్యాంకర్ చుట్టూ నిలిచిన మురికినీరు చూపుతున్న గ్రామస్తులు

మండలంలోని ఆర్. వడ్రహట్టి గ్రామంలో పారిశుద్ధం లోపించింది. గ్రామంలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడంతో మురికి నీరు రోడ్లపైనే ప్రవహిస్తుండడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో గ్రామానికి ఏర్పాటు చేసిన ట్యాంకర్ చుట్టూ మురికి నిలిచి అస్తవ్యస్తంగా మారింది. గ్రామంలో డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో నీరంతా ఒక దగ్గర నిలిచిపోవడంతో రాకపోకలు సాగించ డానికి గ్రామ స్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను స్థానిక అధికారుల దృష్టికి పలుమార్లు తెలిపిన ఫలితం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్లు వేసేటప్పుడు సమతలంగా సమాతరంగా రోడ్డుకు రెండు వైపుల ఎత్తుగా వేసి మధ్యలో రోడ్డు వంపుగా ఉండడంతో నీరంతా మధ్యలో నిలిపోతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. రోడ్డు పక్క నుంచి మురికి కాల్వల నిర్మాణం లేకపోవడంతో పారిశుధ్య సమస్య ఏర్పడింది. మురికి గుంతల్లో నీటి నిలువ కారణంగా ఈగలు, దోమలు విజృంభించి, విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న మురికి గుంతల్లో మట్టి పోసి పారిశుధ్య నివారణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు గ్రామస్థులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గవిమఠం స్థలంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు ఆమోదం..!

### -పంచాయతీ క్వార్టర్స్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు -ఖర్చుల బిల్లుల ఆమోదం, భవన నిర్మాణాలకు ఆన్లైన్ ద్వారా అనుమతులు -ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశంలో తీర్మాణాలు

ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త


ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం దృశ్యం

పట్టణంలోని గవిమఠంకు చెందిన స్థలాన్ని లీజుకు తీసుకొని అందులో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడం తోపాటు లత్తవరం రోడ్డులోని తొగటవీర క్షత్రీయ కళ్యాణ మండపం ముందుగల పంచాయతీ క్వార్టర్స్ స్థలంలో నాబార్డు నిధులతో పంచాయతీ షాపింగ్ కాంప్లెక్ నిర్మాణానికి వచ్చిన ప్రతిపాదనలను పంచాయతీ ఆమోదించింది. ఈ మేరకు సమ్మతిని తెలుపుతూ ఆయా శాఖలకు లేఖలు పంపడానికి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ సాధారణ సమావేశం శనివారం పట్టణంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన కార్యదర్శి ఎ.గౌస్సాహెబ్ ఆధ్వర్యంలో జరిగింది. కోరానికి సరిపడా వార్డుసభ్యులను అతికష్టంమీద రప్పించి సమావేశాన్ని కొనసాగించాల్సి వచ్చింది. ఈసందర్భంగా సర్పంచ్అనుమతితో చేపెట్టే వివిధ అభివృద్ధి పనులు, ఇతర ముఖ్య అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో పంచాయతీకు చెందిన గత 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులుస్వామి, శేషా,సాయి, జాఫర్వలి, మారెప్ప, రవికుమార్ తదితరులు తమకు జీతాలు పెంచాలని కోరుతూ సర్పంచ్, కార్యదర్శికు వినతిపత్రం అందించారు. కామన్నకట్ట ప్రాంతంలో ఇదివరకటి తరహాలో కసువ తొట్టెను ఏర్పాటు చేయాలని కోరుతూ వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, వార్డు సభ్యులు పింజరి శర్మస్, గురికాల ఓబుళమ్మ తదితరులు కార్యదర్శికు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల పక్కన యాదవ కళ్యాణ మండపానికి వెళ్లే రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బంకును తొలగించి రాకపోకలకు మర్గం సుగుమణం చేయాలని కోరగా మరో వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్ స్వరంకలిపారు. సమావేశంలో గ్రామ పంచాయతీ వివిధ అవసరాల నిమిత్తం అత్యవసరంగా ఖర్చుచేసి చెల్లింపులుచేసిన ఖర్చుపద్దులను చర్చించి ఆమోదించారు. వివిధ భవన నిర్మాణాలకోసం ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ఇచ్చిన మంజూరు ఉత్తర్వులు ఆమోదించేందుకు అహుడాకు పంపాలని తీర్మాణించారు. ఈసమావేశంలో వార్డు సభ్యులు పి.నిరంజన్ గౌడ్, చేజాల ప్రభాకర్, ఎ.ముష్కిన్సాబ్, ఎం.రామాంజినేయులు, పి.శర్మస్, కె.వనజాక్షి, బోయ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులు

## సివిల్కేసులపై అవగాహన

### ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎస్. సుభాన్

అనంతపురం కల్చరల్, నవంబర్ 15 ప్రభాతవార్త


ప్రముఖ హైకోర్టు న్యాయవాది ఎస్. సుభాన్

సివిల్ కేసులలో పోలీసులు సాధారణంగా జోక్యం చేసుకోరు. సివిల్ వివాదాలను పరిష్కరించడం న్యాయవ్యవస్థ బాధ్యత, పోలీసుల పరిధిలో ఉండదు. ఏదైనా నేరం జరిగినప్పుడు లేదా తక్షణ ప్రమాదం ఉన్నప్పుడు మాత్రమే పోలీసులు జోక్యం చేసుకోవచ్చు. అయితే, కొన్ని సందర్భాల్లో పోలీసులు సివిల్ వివాదాలలో జోక్యం చేసుకున్నట్లు తేలితే, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది, దీనికి హైకోర్టులు కూడా ఆదేశాలు జారీ చేశాయి. సివిల్ కేసులలో పోలీసుల జోక్యం గురించి ముఖ్య విషయాలు: సివిల్ వివాదాలు: ఆస్తి హక్కులు, స్వాధీనం, మరియు ఇతర పౌర వివాదాలు సాధారణంగా సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. పోలీసుల అధికారం: సివిల్ వివాదాలలో మధ్యవర్తిత్వం చేయడానికి లేదా రాజీ కుదర్చడానికి పోలీసులకు అధికారం లేదు. జోక్యం చేసుకుంటే: ఒకవేళ పోలీసులు సివిల్ వివాదాలలో జోక్యం చేసుకుంటే, అది తప్పుగా పరిగణించబడుతుంది. హైకోర్టు ఆదేశాలు: సివిల్ వివాదాలలో జోక్యం చేసుకున్న పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని మద్రాస్ హైకోర్టు డీజీపీని ఆదేశించింది. అలాగే, ఖిప్రీ లిటిగేషన్ కౌన్సెలింగ్ ఫోరంఖి వంటి పేర్లతో సివిల్ వివాదాలలో జోక్యం చేసుకోవద్దని హైకోర్టులు స్పష్టం చేశాయి. ఒత్తిడి చేస్తే: పోలీసుల ఒత్తిడికి లొంగిపోయి కేసును ఉపసంహరించుకోవద్దని, న్యాయస్థానాన్ని సంప్రదించాలని సూచించబడింది. పరిహారం: ఒకవేళ పోలీసులు తప్పుడు జోక్యం చేసుకుంటే, బాధితులు చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు.

**సెక్షన్ 145 :** సెక్షన్ 145 అనేది భూమి లేదా నీటికి సంబంధించిన వివాదాలు శాంతిభద్రతలకు భంగం కలిగించే సందర్భాల్లో, శాంతిభద్రతలను కాపాడటానికి ఒక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్కు అధికారాన్ని ఇస్తుంది. ఈ సెక్షన్ కింద, మేజిస్ట్రేట్ పోలీసు నివేదిక లేదా ఇతర సమాచారం ఆధారంగా ఒక ప్రాథమిక ఉత్తర్వు జారీ చేసి, వివాదాన్ని పరిష్కరించడానికి విచారణ నిర్వహిస్తారు. ఈ ఉత్తర్వు ఆస్తిపై ఎవరికి స్వాధీనం ఉందో నిర్ధారించడానికి ఉద్దేశించబడింది. ముఖ్య అంశాలు వివాదం: భూమి, నీరు, భవనాలు, మార్కెట్లు, చేపలవేట, పంటలు లేదా వాటి అద్దెలు లేదా లాభాలు వంటి వాటికి సంబంధించిన వివాదాలు శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఉన్నప్పుడు ఈ సెక్షన్ వర్తిస్తుంది. మేజిస్ట్రేట్ అధికారం: మేజిస్ట్రేట్ పోలీసు నివేదిక లేదా ఇతర సమాచారం ఆధారంగా సమస్యను గుర్తించి, దానిని పరిష్కరించడానికి వ్రాతపూర్వక ఉత్తర్వు జారీ చేయవచ్చు. ఉద్దేశ్యం: ఈ సెక్షన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం తక్షణ శాంతిభద్రతల నిర్వహణ. ఇది ఆస్తిపై ఎవరికి స్వాధీనం ఉందో నిర్ణయించడానికి మరియు ప్రజల మధ్య ఘర్షణలను నివారించడానికి సహాయపడుతుంది.

## మెగా లోక్అదాలత్ జయప్రదం చేయాలి


జడ్జిలు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 15 ప్రభాతవార్త

చట్టపరంగా రాజీకి ఆస్కారం ఉన్న కేసులను పరిష్కారం చేసే రీతిన కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కాశీనాథచారి, జ్యూడిషియల్ ఫస్ట్క్లాస్ మెజిస్ట్రేట్ శ్వేతలు పేర్కొన్నారు. స్థానిక కోర్టులో శనివారం వచ్చే నెల 13న జరగనున్న జాతీయ లోక్అదాలత్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల సంబంధిత కేసుల గురించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం, ఎక్సైజ్ సిఐ ఉమాదేవి, ఏజిపి ఫక్రుబాష, న్యాయవాదులు చలపతి, సతీష్, టైపిస్ట్ సాదిక్వలీ, గుత్తి, పామిడి, పెద్దవడుగూరు అధికారులు, బ్యాంకు సిబ్బంది, బిఎస్ఎన్ఎల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల సమగ్ర కులగణన జరిపించాలి



మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విబి భాస్కర్

అనంతపురం కల్చరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలకు జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలు అయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కులగణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వీబీ భాస్కర్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికీ తెలిసిందేనన్నారు. హైకోర్టు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శిలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసిందన్నారు. ఆ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని, తదుపరి విచారణకు ఆరు వారాలకు వాయిదా వేసిందన్నారు. తమ తరఫున సీనియర్ న్యాయవాది సత్యప్రసాద్ ప్రతిసారి ఎన్నికల సమయం వచ్చేవరకు జనగణలో బీసీల కులగణన చేయకపోవడంతో వేలాది పదవులు బీసీలు కోల్పోయేలా తీవ్ర అన్యాయం జరుగుతుందని వాదించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి డీకే రామలింగం, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, జిల్లా సెక్రటరీ కోటి రామాంజి, జిల్లా యువజన అధ్యక్షుడు మనోజ్ కుమార్, జిల్లా బీసీ విద్యార్థి అధ్యక్షుడు కేశవ్ కుమార్, విద్యార్థి నగర అధ్యక్షుడు భరత్ యాదవ్, యువజన నాయకుడు గౌతమ్, కోటి రామాంజి, శివ ప్రసాద్ ఆచారి, శంకర్ గౌడ్, శోభనాచారి, మల్లికార్జున్ గౌడ్, జయా చారి, చిట్టెకార శీను, బీసీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన

**- ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్**

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త



బండారు శంకర్

ఇటీవల సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై దాడికి నిరసనగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద "దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శన " జరుగనుంది. ఈ నిరసన కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని దళితులు వేలాదిగా తరలి రావాలని ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పిలుపు నిచ్చారు. దళితుడైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయిపై బూటు విసిరి, తీవ్రంగా అవమానించిన నిందితుడు అడ్వకేట్ రాకేష్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సనాతన ధర్మం పేరుతో దళితులపై దాడులు చేయడం, అవమానాలకు గురి చేయడం సరైంది కాదన్నారు. దేశంలో మెజారిటీ దళితులు హిందూ ధర్మాన్ని ఆచరి స్తున్నారు. దళితులు తమ ఆత్మగౌరవం కోసమే అంబేద్కర్ భావజాలాన్ని అనుసరిస్తున్నారు. దీన్ని జీర్ణించుకోలేని శక్తులు ధర్మం, దేవుని పేరు చెప్పి దళితులను అవమానాలకు గురి చేస్తున్నారు. ఇందుకు నిరసనగా ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఢిల్లీలో దేశవ్యాప్త ఉద్యమానికి దళితులు సిద్ధమయ్యారు. ఈ నిరసన ఉద్యమానికి దేశంలోని ప్రధాన దళిత నేతలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండవ రోజు పుస్తక ప్రదర్శన



పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అనంతపురం జిల్లా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ మాలోలకు సంస్థ కార్యదర్శి రమ స్వాగతం పలికారు. పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం ఆర్‌డిఓ మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో పుస్తకం యొక్క ప్రాముఖ్యత ఎంతైనా ఉందని గ్రంథాలయంను ప్రతి ఒక్కరు ఉపయోగించు కోవాలని తెలిపారు. కార్యదర్శి రమ మాట్లాడుతూ.. సమాజంలో అన్ని వర్గాలకు ఉయోగపడే పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని వాటిని ఉపయోగించు కొని ప్రజలు విద్యావంతులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ, డిప్యూటీ లైబ్రేరియన్ పి.కమ్మన్న, సహా గ్రంథాలయాధికారి డి గోవిందు, సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజు, రామాంజినమ్మ, జి ఎమ్ బాషా, కిరణ్, జీవన, బాలచంద్ర, ఇందిరమ్మ, ఉజ్జనేశ్వరి, శివమ్మ, శిరీషా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నాసా కిట్ల పంపిణీ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఏటిపి 8 బ్రాంచ్‌లో నాసా ప్రాజెక్ట్ నిర్వహణలో భాగమైన 29 మంది విద్యార్థులకు ఏజిఎం.సుబ్బారెడ్డి చేతుల మీదుగా శనివారం నాసా కిట్లు పంపిణీ చేసి 29 మంది విద్యార్థులను అభినందించారు. నాసా ఇంచార్జ్ షర్మిల ప్రిన్సిపాల్ నేతావతి, డీన్ సుప్రజ, ఇంచార్జ్‌లు దేవకృప, రషీదా, అర్షియా, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో యధావిధిగా పూజలు చేస్తాం



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ సాయి సేవా సమాజం నేతలు

అనంతపురం కల్చరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈనెల 17 నుంచి యధావిధిగా పూజలు జరుగుతాయని శ్రీ సాయి సేవా సమాజం ఉపాధ్యక్షుడు గజేంద్ర మోహన్, జాయింట్ సెక్రటరీ బత్తాల కేశవ, కమిటీ సభ్యులు సాకే రామకృష్ణ తెలిపారు. నగరంలోని పాత ఊరు చెరువు కట్టపై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో అయ్యప్ప స్వామికి కేరళ పద్ధతిలో పూజలు నిర్వహించడం లేదని, అయ్యప్ప స్వామికి వచ్చిన బంగారం కూడా కొద్దిగా కనిపించడం లేదని కేరళకు చెందిన నందకుమార్ ఆరోపించాడన్నారు. అయితే అతను ఆరోపణలు చేసిన కొద్ది రోజుల్లోనే తిరిగి మణికంఠ అటువంటి పనులు చేయలేదని చెప్పడం చాలా విడ్డూరమన్నారు. మణికంఠ కేరళ వారిని పిలుచుకొని వాళ్లను మభ్యపెట్టి నాగలింగారెడ్డిని ప్రెసిడెంట్ చేయాలని చూశారన్నారు. ప్రస్తుతం కోర్టు ఆర్డర్ ఇచ్చిందని అంటున్నారని, కోర్టు మీకు ఒక్కరికే ఆర్డర్ ఎలా ఇస్తుందని, గతంలో ఉన్న కమిటీని కొనసాగించాలని ఇచ్చిందా.. లేక ప్రస్తుతం ఇప్పుడున్న కమిటీని కొనసాగించాలని ఇచ్చిందో చెప్పాలన్నారు. ప్రస్తుతం ఉన్న కమిటీలో మేమంతా కూడా సభ్యులుగానే ఉన్నామని, మాకు తెలియకుండా గుడిలో పూజలు చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అన్నారు. అంతేకాకుండా గుడిలో పని చేస్తున్న పూజారికి కూడా రెండు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో మేమంతా అమౌంటు వేసుకొని ఆ పూజారికి జీతాలు ఇచ్చి గౌరవంగా అతనిని కేరళకు పంపించడం జరిగిందన్నారు. ఇంకా పూజారి కేరళకు బయలుదేరక ముందే మరో పూజారిని మణికంఠ ఏర్పాటు చేశాడని, దీనిని బట్టి మణికంఠకు ఎవరైనా వ్యతిరేకంగా ఏదైనా చేస్తే వారిని గుడి నుంచి పంపించడం, లేదా వారికి ఆశ చూపి తన వైపుకు తిప్పుకుంటున్నారని అన్నారు.

సామాజిక న్యాయం ఆత్మగౌరవంకై

## 18న జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం

అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 15 ప్రభాతవార్త



పాళ్యం నారాయణస్వామి

సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త నవంబర్ 18న ఆందోళనలు చేపట్టాలని సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గం మరియు మండల కేంద్రాల్లో సిపిఐ శ్రేణులు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి యే కూటమి కేంద్రంలో అధికారంలోకి వచ్చి 11 సవంత్సర కాలంలో దళిత,గిరిజన,మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. దేశంలో మతోన్మాద పాలన సాగుతోందన్నారు. ఆర్ఎస్ఎస్,సంఘపరివార్ కనుసన్నల్లో భారత రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. ఇటీవల సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే అన్నారు.రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలున్నాయన్నారు.గత స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థల్లో బీసీలు పదవులు కోల్పోయారన్నారు.జనగణనలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో స్థానాలు కేటాయించాలని నారాయణస్వామి డిమాండు చేశారు.

## అంతర్రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కేజీబీవి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థినీలతో కెజిబివి పాఠశాల ఎస్ఓ తదితరులు

కూడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

అంతర్రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు కూడేరు కె.జి.బి.వి పాఠశాల విద్యార్థినీలు 69వ స్కూల్ గేమ్స్‌లో భాగముగా జరిగిన అండర్ 14/17 అంత రాష్ట్ర కబడ్డి పోటిలకు ఎంపిక య్యారు. ఈ నెలలో అండర్-14 విద్యార్థినియులకు 22 నుండి 24 వరకు క్రిష్ణ జిల్లా నోబుల్ కాలేజ్ మచిలీపట్నం జరుగుతాయని, ఇద్దరు కేజీవిబి విద్యార్థినియులు. బానుశ్రీ, అక్షిల్ అలాగే అండర్-17 విభాగంలో ఇద్దరు విద్యార్థినియులు 22 నుండి 24 వరకు కర్నూల్ జిల్లాలో జరుగుతాయి. విద్యార్థినియులు నందు, ప్రియ, నవ్యశ్రీ పాల్గొంటారని పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలియజేశారు.

## ఎస్సి, ఎస్టి కేసులో నిందితులకు రిమాండ్

పుట్లూరు, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని మడ్డిపల్లి గ్రామ సమీపంలో గత నెల 23వతేదీన యల్లనూరు మండలం కూచివారిపల్లికి చెందిన జయకృష్ణ అనే వ్యక్తిని యల్లనూరు బొప్పేపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, చైతన్య, శింగనమల మండలం పెద్దజలాలపురం గ్రామానికి చెందిన తలారి రవికుమార్ అనే వ్యక్తులు కులం పేరుతో దూషించి దాడి చేసిన సంఘటనపై బాధితుడు జయకృష్ణ ఫిర్యాదు మేరకు పుట్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి నిందితుల కోసం దర్యాప్తు చేపట్టిన పోలీసులు శుక్రవారం బుక్కరాయసముద్రం నుండి నార్పల వెళ్లే రహదారిలో వారిని అరెస్ట్ చేసి శనివారం గుత్తి కోర్టుకు హాజరుపర్చగా ముద్దాయిలకు రిమాండ్ విధించినట్లు సిఐ సత్యబాబు తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రత -సమాజ పరిశుభ్రత

**పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం**



మొక్కలును నాటుతున్న జిల్లా ఉన్నతాధికారులు

ఆత్మకూరు నవంబర్ 15 ప్రభాతవార్త

గ్రామాలు పరిశుభ్రతే లక్ష్యంగా ప్రజలు పగతిపథంలో పయనించాలని డిపిఓ నాగరాజునాయుడు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రమైన ఆత్మకూరులో స్వచ్ఛఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో విద్యార్థులు,గ్రామ,మండల అధికారులతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞను చేయించారు.కనకదాస కళ్యాణమండపంలో మేజర్ పంచాయితీ సర్ప ంచ్ వరలక్ష్మి ఆధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డిపిఓ నాగరాజునాయుడు,జెడ్పీసీఈఓ శివశంకర్, డ్వామా పీడీ సలీం భాషా పాల్గొన్నారు.మెదట సమావేశంలో చేతులు శుభ్రతపై కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినిలు నృత్యం రూపం ద్వారా అవగాహన కల్పించడం అందర్ని ఆకట్టుకుంది.ఈ సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు పలువురు స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వామ్యుల్ని చేయడం,పరిశుభ్రతమైన వాతావరణం ద్వారా ప్రజా ఆరోగ్య పరిరక్షణ ప్రభావాన్ని తగ్గించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ,దేశంలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.గ్రామాల్లో పారిశుధ్యం బాగుంటేనే ప్రజలందురూ ఆరోగ్యంగా ఉంటారని, పరిశుభ్రత సరిగా లేకపోతే వ్యాధుల బారినపడతారని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ సిబ్బందిని,గ్రీన్ అంబాసిడర్స్‌లను శాలువలతో సత్కరించారు. మొక్కలను,బట్టలతో తయారు చేసిన బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డివిఈఓ వెంకటరమణ నాయక్,ఎంపిడిఓ లక్ష్మినరసింహ,ఏపిడి చెన్నకేశవ,డిపిఆర్సి సౌజన్యకుమారి, డిప్యూడి ఎంపిడిఓ సాధిక్‌వలి,ఎంఈఓలు నరసింహరెడ్డి, రామాంజినేయులు, మెడికల్ అధికారి భార్గవ,ఏఓ జ్యోతి విజయ్‌కుమార్, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంకచౌదరి,నియోజకవర్గ వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి,మండల టిడిపి నాయకులు అక్కులప్ప,లక్ష్మిదేవి, సూరి,ఆనంద్ గ్రామ సర్పంచులు,ఎంపిటిసిలు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులను సత్కరించిన డిపిఓ,జడ్పీ సీఈఓ

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం

**- ఎంపిడిఓ తేజోష్ణ**



వ్యక్తిగత సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పామిడి, నవంబర్ 15 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యవంతమైన జీవితాలను గడుపుతారని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో బాగంగా శనివారం వ్యక్తిగత సమాజ పరిశుభ్రతపై అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాటాడుతూ పరిశుభ్రను పెంపొందించటమే లక్ష్యంగా ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పరిశుభ్రమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని తెలిపారు. బహిరంగ మలమూత్ర విసర్జన అనేక అనర్థాలకు దారితీస్తుందని తెలియజేశారు. బహిరంగ మలమూత్ర విసర్జన ప్రదేశాల్లో సంచరిస్తున్న ఈగలు మనం భుజించే ఆహార పదార్థాలపై వాలటం కారణంగా రోగాలు సంభవించి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని వివరించారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించి మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకుంటూ సంతోషంగా జీవించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ చేపడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతిపౌరుడి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, టిడిపి అధ్యక్షులు బొమ్మ మోహన్, ఉపాధ్యక్షులు బాబావలి, గ్రామపంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ఆరోగ్య ఉపకేంద్రానికి బెంచ్ అందజేత

గార్లదిన్నె,నవంబర్ 15,ప్రభాతవార్త



ఆరోగ్య ఉపకేంద్రం వద్ద ఏర్పాటు చేసిన బెంచి

గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామ ఆరోగ్య ఉప కేంద్రానికి ప్రజల సౌకర్యార్థం కొత్త బెంచ్‌ను పాత కల్లూరు తలారి నాగరాజు ఏర్పాటు చేశారు. ఉప కేంద్రానికి వచ్చే గర్భిణీలు, వృద్ధులు, రోగులు కూర్చునే విధంగా ఈ బెంచ్ ఉపయోగ పడుతుందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు.మండలంలోని కనుంపల్లి నల్లమ్మ దేవస్థానం, పాత కల్లూరు పెద్దమ్మ దేవస్థానాల దగ్గర బెంచీలను స్థానికంగా మంచి నీడ ఉండే ప్రదేశంలో ఈ బెంచిలను ఏర్పాటు చేసి ప్రజలు సౌకర్యంగా వేచి ఉండేలా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా ఇటువంటి సౌకర్యాలు మరింతగా ఏర్పాటు చేస్తానని తలారి నాగరాజు తెలిపారు.

శ్రీ భాగ ఒప్పందానికి 88 ఏళ్లు..

## నేడే శ్రీ బాగ్ ఒప్పందం రోజు

అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో

నవంబర్ 16, 1937లో మద్రాసు నగరంలోని దేశోద్ధారక కాశీనాథ నాగేశ్వరరావు స్వగృహం శ్రీ బాగ్‌లో ఆంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య కుదుర్చుకున్న ఒప్పందమే శ్రీ బాగ్ ఒప్పందం అని దీనికి ఇప్పటికి 88ఏళ్ల గడిచిపోయాయియని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి రమణ పేర్కొన్నారు. శ్రీ భాగ్ ఒప్పందం మేరకు విశ్వవిద్యాలయం, రాజధాని, హైకోర్టు స్థాపన ఒకే చోట ఉండ కుండా అన్ని ప్రాంతాలకు ఉపయోగకరంగా ఉండాలి. విశ్వవిద్యాలయాన్ని విశాఖపట్నం (వాల్తేరు) లోనే ఉంచి, హైకోర్టు, రాజధానులలో ఒకటి రాయలసీమలో మరొకటి కోస్తాలో నెలకొల్పాలి, ఈ రెండింటిలో దేనినైనా కోరుకునే అవకాశం రాయలసీమ వాసులకు ఇవ్వాలి, కృష్ణా, తుంగభద్ర, పెన్నా నదీ జలాల వినియోగంలో రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు ప్రాధాన్యం ఇవ్వాలి, నదీ జలాల పంపిణీ విషయంలో ఏదైనా వివాదం కలిగితే పరిష్కారంలో రాయలసీమ అవసరాలను ముందు తీర్చే విధంగా ఉండాలి. విశాఖపట్నం, అనంతపురంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ కేంద్రాలను స్థాపించాలి. రెండు ప్రాంతాల్లో కోరుకున్న పట్టణాల్లో బోధనా అంశాలకు అనుగుణంగా కళాశాలలను నెలకొల్పాలి. శాసనసభలో జనరల్ స్థానాలు జిల్లాల వారిగా సమాన నిష్పత్తిలో ఉండాలి. ఉభయుల అంగీకారంతో సవరణ చేసుకోవచ్చు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఏపీకి పశ్చిమ భాగంలో ఉన్న కృష్ణానదితో తుంగభద్ర,వేదవతి,పెన్నా, చిత్రావతి,పాపాగ్ని,మద్దిలేరు నదులను అనుసంధానం చేసి రాయలసీమను కరువు నుండి శాశ్వతంగా విముక్తి చేయడానికి కంకణం కట్టుకోవాలి,లేకుంటే మరో రాయలసీమ రాష్ట్రం ఎంతో దూరం ఉండదు.

## రైతు సేవా కేంద్రాలలో ఈ క్రాప్ జాబితా ప్రదర్శన



ఈ పంట జాబితాను విడుదల చేస్తున్న సిబ్బంది

కూడేరు, నవంబర్ 15 ప్రభాతవార్త

రైతు సేవా కేంద్రాలలో మండల వ్యాప్తంగా ఈ పంట సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా కూడేరు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన సమావేశం లోఖరీఫ్‌లో జరిగిన ఈ పంట జాబితాను రైతు సేవా కేంద్రంలో ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరులకు తెలియజేశారు. శనివారం గొటుకూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ.. రైతులు తమ తమ పేర్లను ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాలలో పరిశీలించుకోవాలని, ఏదైనా తప్పు ఒప్పులు తేడా ఉన్న వెంటనే సంబంధిత అధికారికి గ్రీవెన్స్ ను సోమవారం లోగా ఇవ్వాల్సిందిగా ఆయన మండల రైతులకు సూచించారు.

## పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న పన్నులు వంద శాతం పూర్తి చేయాలి

**సచివాలయం ఉద్యోగుల సమావేశంలో డి ఎల్ డి ఓ నాగశివ లీల**



ఉద్యోగులతో సమావేశం నిర్వహిస్తున్న డిఎల్ డి ఓ నాగశివ లీల

అనంతపురం రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి,గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల పన్నులు 100 వసూలు పూర్తిచేయాలని సచివాలయం ఉద్యోగులకు డి ఎల్ డి ఓ నాగ శివ లీల, ఎంపీడీఓ దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, కార్యదర్శియు.హిదయాతుల్లాతెలియజేశారు. శనివారం వారు కక్కల పల్లి పంచాయతీ లోని కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు. హిదయాతుల్లా లతో కలసి సచివాలయం లో ఉద్యోగుల సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీలలో పెండింగ్లో ఉన్న వివిధ పన్నుల పై వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పెండింగ్ ఉన్న వివిధ పన్నులు వసూల్ లో నిర్లక్ష్యం వహించకుండా వంద శాతం వసూళ్లను పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు పరిశుభ్రత పై అవగాహన కల్పించాలి

**- సర్పంచ్ కృష్ణయ్య, గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా**

అనంతపురం రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త



కక్కలపల్లి పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులు తమ ఇళ్లు, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పై ప్రతి నెల వారంలో ఒక రోజు ఒక క్లాస్ పీరియడ్ లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలనీ సర్పంచ్ కృష్ణయ్య, కక్కాలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యు.హిదయాతుల్లా తెలిపారు. శనివారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే పరిటాల సునీత,జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని చేపట్టారనీ అందులో భాగంగా ప్రతి 3వ శనివారం ప్రజా ప్రతినిధులతో పాటు, అధికారులు, కింది స్థాయి ఉద్యోగులు, నాయకులు కార్యకర్తలు పాల్గొనిపంచాయతీ లో ప్లాస్టిక్ నిర్మూలనపై చర్యలు తీసుకునీ క్లాత్ బ్యాగ్‌ల వాడకంపైఅవగాహనకల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించిన డ్వామా పీడీ సలీం భాషా



సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన డ్వామా పీడీ సలీం భాషా

ఆత్మకూరు నవంబర్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఆత్మకూరులో చేపట్టుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను శనివారం డ్వామా పీడీ సలీం భాషా పరిశీలించారు.అక్కమ్మ దేవాలయం వద్ద జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పనుల నాణ్యతను పరిశీలించి,సిసి రోడ్ల నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ పనులు నాణ్యతగా ఉండేలా చేయాలని నిర్వహులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపిడి చెన్నకేశవ, పంచాయితీ ఇంజనీర్ శివకుమార్,ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ పార్థసారధి, పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి,నియోజకవర్గ వాల్మీకీ సాధికారత కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి,మండల టిడిపి నాయకులు అక్కులప్ప, సూరి,ఆనంద్,వెంకటనారాయణ,శ్రీనివాసులు,నరసింహులు పాల్గొన్నారు.

## మేనేజ్ మెంట్ కోటాలో సీట్ల భర్తీకి ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ ఆనర్స్ కోర్సులు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రోబయాలజీ, జూవాలజీ, బిబిఎ, బిబిఎ బిజినెస్ అనలిటిక్స్, బికాం కంప్యూటర్ అప్లికేషన్స్ అకౌంటింగ్ వంటి సబ్జెక్టుల్లో మొదటి సంవత్సరానికి మేనేజ్మెంట్ కోటాలో ప్రవేశం కోరువారు ఈ నెల 24వ తేదీలోపు కళాశాలలోని హెల్ప్ డెస్క్‌ను వ్యక్తిగతంగా సంప్రదించవచ్చు లేదా 82975 31541, 9966644080కు సంప్రదించవచ్చన్నారు.

**CHANGE OF NAME**
I, V. RAJESWARI Legally Wedded Spouse of Army No : 2615280A, Rank : HAV, Name V. Ravindra Reddy presently Residing at MRC, Wellington, Barrak Coonoor, The Nilgiris, I have changed my name from DASARI RAJESWARI (Old Name) to **V. RAJESWARI** (New Name) this is for kind Information of all Concerned

## డివిజన్ ఏడీఏలు మార్పు ,ఎరువు దుకాణాలను సరిచేస్తారా, లేక వారు సరి చేసుకుంటారా?

**ఏ డి ఏ లు మార్పు వలన రైతులుగా మాకు ఎటువంటి ఉపయోగం లేదు.**

అనంతపురం రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త

అనంత జిల్లాలోని ఆరు డివిజన్‌ల ఏ డి ఏ లను ఎరువుల దుకాణాలు ఇన్స్పెక్షన్ చేసి వాటిని సరి చేయడానికి ఒక్క డివిజన్ అధికారిని, మరొక డివిజన్ కు కేటాయిస్తూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఉత్తర్వులు జారీ చేశారు.అయితే ఒక డివిజన్ అధికారిని మరొక డివిజన్ కు మార్పు చేయడం వలన ఎవరికి లాభం కలుగుతుందనే సందేశం గత పది సంవత్సరాలుగా రైతుల మదిలో మెలుగుతూనే ఉంది. డివిజన్ అధికారులు చేంజ్ చేయడం వలన ఎరువుల దుకాణాలను సరి చేయడం దేవునికి ఎరుక కానీ, దుకాణదారుల నుంచి అధికారులు సరిచేసుకోవడం, జరుగుతుంది తప్ప రైతులుగా మాకు ఎటువంటి లాభం కలగక పోగా నకిలీ ఎరువులు, నకిలీ మందుల సరఫరాతో రైతులుగా మేము ఎంతో నష్టపోయి పెట్టిన పంటలు చేతికి రాక చేసిన అప్పులు తీర్చలేక ఎంతోమంది రైతులం ఆత్మహత్యలు చేసుకుంటుము తప్ప, ఎరువుల దుకాణాలను డివిజన్ చేంజ్ అధికారులు సరి చేసిన దాఖలాలు లేవని ఉదాహరణకు మొన్న అధికారులు తనిఖీ చేసిన ఎన్ఆర్ ఫర్టిలైజర్స్ షాప్ నానీ పలువురు రైతులు వాపోడం జరుగుతుంది. ఏ ఒక్క ఎరువుల దుకాణదారుడు కానీ, డివిజన్ చేంజ్ అధికారులు కానీ రైతుల గురించి ఆలోచన చేసిన పాపాన ఇంతవరకు జరగలేదని పలువురు రైతులు గుసగుసలాడుకోవడం జరుగుతుంది. ఇప్పుడు ఎరువుల దుకాణాలను సరి చేయడం కోసం అనంత డివిజన్ ఏడిఏ జియం అల్తాఫ్ అలీ ఖాన్‌ను గుత్తి డివిజన్ కు, గుత్తి డివిజన్ ఏడిఏ వెంకట రాముడును అనంత డివిజనకు, తాడిపత్రి డివిజన్ ఏడిఏ రవిని కళ్యాణదుర్గం డివిజన్ కు, ఉరవకొండ డివిజన్ ఏడిఏ సత్యనారాయణ ను రాయదుర్గం డివిజన్ కు, కళ్యాణదుర్గం ఏ డి ఏ ఎల్లప్పను ఉరవకొండ డివిజనకు, రాయదుర్గం డివిజన్ ఏడిఏ పద్మజాను తాడిపత్రి డివిజనకు చేంజ్ చేస్తూ జిల్లా వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేశారు.గత పది సంవత్సరాలుగా ఇదేవిధంగా ఒక డివిజన్ ఏడిఏ ని మరొక్క డివిజన్ కు ఎరువుల దుకాణాల ను సరి చేయడం కోసం చేంజ్ చేస్తూనే వస్తున్నారు కానీ, ఆ డివిజన్ చేంజ్ అధికారులు ఎరువుల దుకాణాలు సరిచేసిన దాఖలాలు ఏమోగానీ అధికారులు మాత్రం వారికి కావలసినవి సరి చేసుకోవడం జరుగుతుందని, ఈ డివిజన్ చేంజ్ అధికారుల వలన రైతులగా మేము ఎటువంటి లాభం పొందలేదని రైతులు వాపోడం జరుగుతుంది. ఉదాహరణకుయూరియా బస్తా హోల్సేల్ వ్యాపారులు రూ.325 కు రిటైలరు కు ఇస్తే రిటైలరు రైతులకు అధిక ధరలు ఇస్తున్నారు. అదేవిధంగా డిఏపీ ధర రూ.1350 ఉంటే హోల్సేల్ వ్యాపారులు రూ.1450 కు రిటైలరు కు ఇస్తే రిటైలరు రైతులకు రూ. 1500 కుఇస్తున్నారు, ఇప్పటికైనా డివిజన్ చేంజ్ అధికారులు కానీ, డివిజన్లోని అధికారులు కానీ ఎరువుల దుకాణాలపై తనిఖీలు చేసి రైతులకు ఎరువులు మందులు అధిక ధరలకు విక్రయించకుండా, అదేవిధంగా నకిలీ ఎరువులు, నకిలీ పురుగు మందులు అమ్మకుండా తగు చర్యలు తీసుకుని రైతులందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులందరం కోరుకుంటున్నామన్నారు.

04ATP13_04ATP13.qxd 15-11-2025 PM 11:28 Page 1



# నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నాం.

**తాటిచర్లలో తాగునీటి ట్యాంక్ కు భూమి పూజ చేసిన పరిటాల సునీత**

**స్వర్ణాంధ్రస్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత**

**విద్యార్థులతో కలిసి రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే**



తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం.



అధికారులు విద్యార్థులతో కలిసి రోడ్డును శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే.

**అనంతపురం రూరల్, నవంబర్ 15 ప్రభాతవార్త:**
రాప్తాడు నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నామని.. ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల గ్రామంలో 30లక్షల రూపాయలతో ఓహెచ్ఎస్ఆర్ తాగునీటి ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో స్వర్ణాంధ్రస్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తరచుగా చేతులు కడుక్కోవాలని, పరిసరాలను, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. పరిశుభ్రతపై గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత గ్రామంలో తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా పనులు చేస్తున్నట్టు చెప్పారు. రానున్న మూడేళ్లలో నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రోడ్లు, సాగు, తాగునీరు అందించాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నట్టు చెప్పారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో సమస్యలు పట్టించుకోకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తాము అధికారంలోకి రాగానే ప్రధాన్యత వారిగా పనులు చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన లక్ష్మికాంత్ రెడ్డి, నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. నేరుగా వారి ఇళ్లవద్దకు వెళ్లి చనిపోయిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు,అధైర్యపడవద్దనిఅండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, రాచనపల్లి పిఎసి చైర్మన్ పాము రాయి రఘు, కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు,మండల స్థానిక నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి - ఎమ్మెల్యే కందికుంట





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, కస్తూర్బా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

**కదిరి, నవంబర్ 15 ప్రభాతవార్త**
పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. కదిరి మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో పర్సనల్ అండ్ కమ్యూనిటీ హాయిజీన్ జిమ్ (స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర) కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు సమాజ పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేలా ప్రజా భాగస్వామ్యంతో పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం, లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నిసా బాహుద్దీన్, స్వచ్ఛాంధ్ర మిషన్ కమిషనర్ డైరెక్టర్ పర్వీసన్ భాను, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ టూరిజంతో అనంత రియాల్టీ "అనంతగిరి" రిసార్ట్ ఎంఓయు

**- ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అధినేత కట్టా సుబ్రహ్మణ్యం**






మంత్రి కందుల దుర్గేష్‌తో కలిసిన కట్ట సుబ్రమణ్యం తదితరులు ఎంఓయును కుదుర్చుకుంటున్న దృశ్యం

**అనంతపురం, నవంబర్ 15 ప్రభాతవార్త బ్యూరో**
అనంతపురం జిల్లా మన్నీల సమీపంలో అనంత రియాల్టీ వారి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు అనంతగిరి రిసార్ట్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ చేసుకుంది. శనివారం వైజాగ్ సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్-2025 కార్యక్రమంలో ఏపీ టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్ చేతుల మీదుగా అనంత రియాల్టీ సంస్థ వ్యవస్థాపకులు కట్టా సుబ్రహ్మణ్యం సంబంధిత ఎంవోయూ అందుకు న్నారు. ఈసందర్భంగా కట్టాసుబ్రహ్మణ్యం మాట్లాడు తూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సువిశాలమైన 15 ఎకరాలలో అనంత రియాల్టీ సంస్థ నేతృత్వంలో రూపు దిద్దుతున్న "అనంత గిరి" ఫార్మ్ ల్యాండ్ రిసార్ట్స్ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా ప్రజలకు అందిస్తున్నందుకు సంతోషకరంగా ఉందన్నారు. అనంతగిరి రిసార్ట్స్‌లో ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో కాటేజెస్, స్విమ్మింగ్ పూల్, కన్వెన్షన్ హాల్, వాకింగ్ ట్రాక్ కిడ్స్ గేమ్స్, ట్రీ హౌస్ అనేక సాంప్రదాయ సాంస్కృతిక వేదికలతో రూపొందిస్తున్నట్లు చెప్పారు. తమపై అనంత ప్రజానీకం చూపిన ఆదరణ, సిబ్బంది కృషి ఈ ప్రతిష్టాత్మకమైన గౌరవానికి నిదర్శనం అన్నారు. ఈ స్ఫూర్తితో అనంత రియాల్టీ సంస్థ మరింత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంత వస్త్రాలయం డైరెక్టర్ హారిక, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే కాలవ





విరుపాక్షరెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, కెంగప్ప భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**డి.హిరెహాళ్ నవంబరు 15 ప్రభాతవార్త**
నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అనారోగ్యంతో మృతి చెందిన విరూపాక్ష రెడ్డి, కెంగప్ప ల భౌతిక కాయలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం తెలిపారు. శనివారం డి.హిరెహాళ్ మండలం ఎం.హనుమాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందిన మృతుల స్వగృహానికి ఆయన మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, రాయదుర్గం మార్కెట్ యార్డ్‌చైర్మన్ ఉండాల హనుమంతరెడ్డి, మురడి ఎంపీటీసీ గంగాధర తెదేపా శ్రేణులతో చేరుకొని నివాళులర్పించి తన ప్రగాఢసంతాపాన్ని వెలిబుచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కోల్పోవద్దని తెలిపి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వీరి మరణం పార్టీకి తీరని నష్టమని, ఈ దుఃఖ సాగరం నుండి ఆ కుటుంబాలు త్వరగా కోలుకోనేలా చూడాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్

**గ్రీవెన్స్ లో వచ్చిన సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించండిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

**పుట్టపర్తి టౌన్, నవంబర్ 15, ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వము సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజా గ్రీవెన్స్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కు ముఖ్య అతిథిగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, శ్రీ శక్తి, అన్నా కాంటీన్ లో పునరుద్ధరణ, రైతులకు అన్నదాత సుఖీభవ, తదితర పథకాలను కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల పేరుతో అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా మారిస్తే. మన విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమం మరోకవైపు అభివృద్ధి రెండిటిని బ్యాలెన్స్ చేస్తూ ఒక రాతి యుగం నుంచి స్వర్ణ యుగం వైపు అడుగులు వేసే విధంగా ముందుకు వెళ్తున్నామని. మాజీ ముఖ్యమంత్రి కి ప్రజల బుద్ధి చెప్పినప్పటికీ ఏమాత్రం మార్పు రాలేదని విమర్శించారు.

## రాత్రి వేళల్లో సైతం పర్యవేక్షణలో నిమగ్నమైన కలెక్టర్



సత్యమ్మ గుడి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 15, ప్రభాతవార్త**
భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ రాత్రి వేళల్లో సైతం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఉద్యోగులు సిబ్బందిలో స్ఫూర్తి నింపుతున్నారు. కలెక్టర్ తో పాటు భద్రత కారణాల దృష్ట్యా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సైతం తానే స్వయంగా గస్తి నిర్వహిస్తూ వాహనాల తనిఖీలను, భద్రత పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం రాత్రి 9.30 గంటలకు స్థానిక సత్యమ్మ గుడి సమీపంలో... పారిశుద్ధ పనులు, మరుగుదొడ్ల పరిసరాల పరిశుభ్రత అంశాలను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా అంశాలలో అక్కడ చేస్తున్న పనులను మున్సిపల్ కమిషనర్ క్రాంతి కలెక్టర్కు వివరించారు. ఇంకను మరింత మెరుగైన పారిశుద్ధ్యం పాటించాలని.. ఎక్కడ ఎటువంటి లోటు పాటు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మీకే కాదు..మాకూ చలి వేస్తోంది..!!

**-పెరిగిన చలి తీవ్రతతో మూగజీవాలకు తప్పని అవస్థలు**

**-తెల్లవారుజామున చలి మంటల చుట్టూ చేరుతున్న పశువులు**



ఉరవకొండలోని క్లాక్‌టవర్ కూడళిలో ప్రైవేటు బస్టాండులో శనివారం తెల్లవారుజామున చలిమంట చుట్టూ పశువులు చేరిన దృశ్యం

**ఉరవకొండ, నవంబర్ 15 ప్రభాతవార్త**
రోజు రోజుకూ పెరుగుతున్న చలి తీవ్రతతో మనుషులే కాదు మూగజీవాలు కూడా గజగజా వణికిపోతున్నాయి. గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలతోపాటు రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గిపోతున్న విషయం తెలిసిందే. మనుషులైతే చలి తీవ్రత నుండి కాపాడుకోవడానికి స్వెట్టర్లు ఇతరత్రా వెచ్చటి దుస్తులను ధరించడం, చలి మంటలు వేసుకొని శరీరానికి వేడిని అందించడం సర్వసాధారణం. అయితే మూగజీవాల పరిస్థితి దయనీయంగా మారుతోంది. చలి తీవ్రత నుండి కాపాడుకోవడానికి అవి గుంపులు గుంపులుగా కూర్చోవడం నిత్యం కనిపిస్తోంది. ఈక్రమంలోనే శనివారం తెల్లవారుజామున దాదాపు 5 గంటల ప్రాంతంలో ఉరవకొండ పట్టణంలోని క్లాక్‌టవర్ కూడళితోపాటు ప్రైవేటు బస్టాండులో హమాలీలు, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, చిరు వ్యాపారులు చలి మంట వేసుకొని చలి కాచుకొని అక్కడి నుండి ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు. ఈక్రమంలోనే నిత్య అక్కడే కనిపించే మూగజీవాలు (ఆవులు, ఎద్దులు, దూడలు) అన్నీ చలి మంటల చుట్టూ చేరి చలి కాచుకున్నాయి. మూగజీవాలు చలి మంట చుట్టూ చేరి మంట ఆరిపోయేంత వరకు అక్కడే ఉండగా అందరూ ఆసక్తిగా తిలకించారు.

## ప్రశాంతి నిలయంలో ఆలపించిన ఆంగ్ల జానపద గీతాలు




గీతాలాపన చేస్తున్న డానా గిల్లెస్పి

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 15 ప్రభాతవార్త:**
ప్రశాంతి నిలయంలో ఆంగ్ల జానపద గీతాలు మారుమ్రోగాయి. శనివారం సాయంత్రం సభా మండపంలో ప్రఖ్యాత ఆంగ్ల రచయిత,నటి మరియు గాయకురాలైన డానా గిల్లెస్పి అద్భుతమైన ఆంగ్ల జానపద గీతాలను ఆలపించారు. ఆమె పాటల ద్వారా విదేశీ భక్తులలో నూతన ఉత్తేజాన్ని నింపింది. సత్యసాయిని కీర్తిస్తూ ఆలపించిన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ట్రస్ట్ వర్గాలు సత్యసాయి చిత్రపటంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేశ, విదేశీ భక్తులు పాల్గొన్నారు.

# 6 నెలల్లో కుక్కల సమస్యకు పరిష్కారం.. ఎమ్మెల్యే

**డంపింగ్ యార్డు వద్ద ఉన్న అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం**

**అక్రమాలకు తావులేకుండా ప్రతి కుక్క వివరాలు కంప్యూటర్లో నిక్షిప్తం**

**గతంలో కుక్కల ఆపరేషన్ పేరుతో 60లక్షలు కాజేయాలని చూశారు.**

**కుక్కలు, పశువుల బెడద లేకుండా చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి**



అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ)ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి, ఆపరేషన్ పరికరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్ తదితరులు

**అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త**
వచ్చే ఆరు నెలల్లో వీధి కుక్కల సమస్యకు పరిష్కారం చూపిస్తామని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఇవాళ డంపింగ్ యార్డ్ వద్ద అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ)ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో పాటు మున్సిపల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఏబీసీ సెంటర్‌లో ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, ఆపరేషన్లు ఎలా నిర్వహిస్తారు, కుక్కలకు అందించే ఆహారం వంటి వాటిని ఎమ్మెల్యే పరిశీలించారు. ఏజెన్సీ సిబ్బందితో మాట్లాడి అన్ని వివరాలు



తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ గత ప్రభుత్వంలో కుక్కలకు ఆపరేషన్ పేరుతో 60 లక్షల కాజేయాలని చూసారన్నారు. 4700 కుక్కలకు ఆపరేషన్లు చేసినట్లుగా కేవలం రికార్డుల్లో మాత్రమే చూపారన్నారు. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కుక్కలకు ఆపరేషన్లు చేసింది లేదన్నారు. అందుకే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ బిల్లులు ఆపమన్నారు. కేవలం 15 లక్షలు మాత్రమే చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు కొత్తగా హర్యానాకు సంబంధించిన ఏజెన్సీకి ఈ బాధ్యతల అప్పజెప్పినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఈ ఏబిసి సెంటర్ నడుస్తుందన్నారు. ప్రతి డివిజన్లో కుక్కలను 100 పట్టుకొని ఆపరేషన్లు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో లాగా అక్రమాలకు తావు ఉండదన్నారు. ఒక కుక్కని పట్టుకున్న తర్వాత ఎక్కడ పట్టుకున్నారు, ఎవరు పట్టుకున్నారు, ఏ సమయంలో పట్టుకున్నారు, ఆపరేషన్ ఎవరు చేశారు, ఆపరేషన్ తర్వాత అందించిన ఆహారం ఇలాంటి అనేక అంశాలు కంప్యూటర్లో నిక్షిప్తమై ఉంటాయన్నారు. కుక్కకు ఆపరేషన్ తర్వాత చెవికి ఒక ట్యాగ్ కూడా ఏర్పాటు చేస్తారన్నారు. నగరంలో మొత్తం 6వేల వరకు కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటన్నింటికీ ఆరు నెలల లోపు ఆపరేషన్లు చేస్తామన్నారు. నగరంలో ఆవులు, కుక్కల సమస్య లేకుండా చూస్తామన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన సర్వే నగరంలో 4979 కుక్కలు ఉన్నట్లు చెప్పారు. వీటి సంఖ్య ఇంకా పెరిగి ఉండొచ్చన్నారు. ఇప్పుడు తాజాగా అన్ని నిబంధనల ప్రకారం ఏబిసి సెంటర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒకటవ డివిజన్ నుంచి ప్రారంభించి మొత్తం 50 డివిజన్లలో 100 పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పరిశీలించిన తర్వాత జిల్లాలోని మిగిలిన మున్సిపాలిటీలకు సంబంధించిన కుక్కలకు కూడా ఇక్కడే ఆపరేషన్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డాక్టర్ హరి, నెట్టెం బాలకృష్ణ, ఓంకార్ రెడ్డి, ఇస్మాయిల్, శోభ, అయేషా, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



















భగవాన్ సత్యసాయి బాబా మహా సమాధి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి పియుష్ గోయల్, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి రామకృష్ణ గవై లకు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, అనంతపురం జిల్లా కోర్ట్ జడ్జి ఈ.భీమరావు , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే. రత్నాకర్, జెసి మోర్య భరద్వాజ్, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు.